Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# తెలుగు సాహిత్యంలో – అనువాద గేయాలు

## (Telugu Sahityamlo – Anuvada Geyalu)

[1]Dr. Marke Poloneyes and [2]S Rakesh
[1]Assistant Professor, Head, Department of Telugu & Principal
University P.G Centre Kollapur, Palamuru University Mahabubnagar, Telangana
[2]Junior Lecturer in Telugu, Government Junior College Boys Mahabubnagar,Mahabubnagar District, Telangana, India

తెలుగు సాహిత్యంలోకి అన్ని ప్రక్రియలతోబాటు గేయాలు కూడా అనువదించబడ్డాయి. ఈ నేపథ్యంలో చూసినప్పుడు వేలాది స్వతంత్ర గేయాలు వెలువడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇతర భాషల్లోని గేయాలు కొద్ది మార్పు చేర్పులతో తెలుగులోకి వివిధ కవులు తెచ్చారు. అయితే వాటి సంఖ్య చాలా స్వల్పమే ననవచ్చు.

లీలాశుకుని 'శ్రీకృష్ణ కర్ణామృతం' లోని శ్లోకాలను అజ్ఞాత కవులెందరో గేయాలుగా మలిచారు. 'మాయాత పాంధాః పథ భీమరధ్యా' అనే శ్లోకాన్నీ ఒక కవి ఇలా అనువదించి గేయంగా రాశాడు. ఆ గేయం ఇలా ఉంది.

'ముమ్వంక మురువుతో మురళి యొక్కొక వేళ
మ్రోయించు భువనైక మోహనముగ
క్రీడించునొకవేళ తోడి బాలురగూడి
అక్షీణగతి కుబేరాక్ష కేళి
సవరించు నొకవేళ జల విహారము చాల
ప్రేమ భీమరథీగభీర వారి
కొలువుండు నొకవేళ నళిన సంభవ పుండ
రీకాస్మదాదులు ప్రీతి గొలువ
ఉరగ రిపు వాహనమున నొక్కొక్క వేళ
వేడ్క వేంచేసి మెరయు తిర్వీథులందు
ఎన్ని కల్పంబు లరిగిన పినయేండ్ల
వెలయు ప్రాయంబు గల కొయ్య విట్ఠలయ్య'

తెనాలి రామకృష్ణ కవి 'పాండురంగ 'మహాత్మ్యం' మహారాష్ట్ర దేశంలో షోలాపూరుకు దగ్గరగా భీమరథీనది ఒడ్డున ఉన్న పండరీ పురంలోని పాండురంగ విఠలుని మహాత్మ్యమును గురించి చెప్పిన ప్రబంధం. ఈ విఠల దేవుడు నందయశోదల సుతుడైన బాలకృష్ణుడు. భైమీ తీర్థ నివాసి రాసకుశలుడు కూడాను. అతని గురించి ఒక అజ్ఞాతకవి పై విధంగా గేయం రాశాడు.

నాడు నేడు తోడి బాలురందరూ కలిసి ఆడుకోవడానికి వెళుతుంటారు. అది పల్లెటూరి వారైనా, పట్నంవారైనా ఒక్కటే. ఈ విషయాన్ని కవి, శ్రీకృష్ణుడు గోపబాలురతో ఆడుతూ పాడుతూ గోవుల కాచుటను, విహరించుటను తెలిపాడు. ఇలా చేయడం తెలుగు బాలుర సహజ లక్షణం. తెలుగు కుటుంబాల స్థితిగతులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఆ గేయంలో కొద్దిగా చెప్పబడ్డాయనవచ్చు.

పురందరదాసు! 'చందమామారావో జాబిల్లి రావో కుందనంపు పైడికోర వెన్నెపాలు తేవో' అనే గేయాన్ని తాళ్ళపాక అన్నమాచార్యులు ఇలా అనువదించారు.

"చందమామ రావే – జాబిల్లి రావే
కొండెక్కి రావే గోగుపూలు తేవే" – అని రాశాడు.

గోగుపూలకు తెలుగువారికి ఉన్న అవినాభావ సంబంధం ఎలాంటిదో అందరికీ తెలిసిందే. తల్లులు, చిన్నపిల్లలు మారాం చేసినప్పుడు, పాలు తాగనప్పుడు, అన్నం తిననప్పుడు గోరుముద్దలు తినిపిస్తూ, వెన్నెల్లో చంద్రుని చూపిస్తూ తినిపిస్తారు. ఇది మనందరికి అనుభవైకవేద్యమే. ముఖ్యంగా తెలుగు తల్లుల నైజమది అనుటలో సందేహం లేదు.

భక్త రామదాసు సంస్కృతంలో కూడా శ్రీరామునిపై గేయాలు రాశాడు. ఆ గేయాల్లో ఒక గేయం ఇలా ఉంది...

"భజరే శ్రీరామం హేమానస భజరే రఘురామం
భజ రఘురామం భండన భీమం రజని చరౌఘ విరామం రామం
శ్యామల గాత్రం సత్య చరిత్రం రామదాస హృద్రా జీవమిత్రం" – అని సాగుతుంది. ఒక అజ్ఞాత కవిపై గేయాన్ని ఇలా అనువదించాడు.

"భజరే మానస రామం భజ భజరే జగదభి రామం
కరధృత శర కోదండం కరితుండాయత భుజదండం
భద్రాచలాదివాసం భజ పరిపాలిత రామదాసం'...అని రాయబడింది. ఈ గేయంలో సుప్రసిద్ధమైన భద్రాచలం ప్రస్తావించబడింది. తెలుగు రాష్ట్రాల్లో తిరుమల తర్వాత అంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం భద్రాచలం.

సుప్రసిద్ధ పదకర్త క్షేత్రయ్య, తెలుగు పదకర్త తాళ్ళపాక అన్నమాచార్యుల వారి గేయాలను కొన్నింటిని అనువదించాడని, అనుకరించాడని చెప్పవచ్చు.

**అన్నమయ్య** : నాకుం జెప్పరె వలపు నలుపో తెలుపో

**క్షేత్రయ్య** : వలపనే దెటువంటి వస్తువో తెలియదే

**అన్నమయ్య** : ఆ పాట చుట్టరిక మదెచాలును
కోపమేల కొత్త మేల గుట్టున నుండెను
బాగుగ తానేడనైన బ్రతికితే చాలు గాక
చేరదీర దవ్వులం జూచే తనమేలు

**క్షేత్రయ్య** : 1. అక్కరో, నను బాసినందు కాడితి నింతే చక్కని మా మువ్వ గోపాలుదెక్కడ నుండి తేనేవి
2. మేము మామువ్వ గోపాలుడెందైన లెస్స యుండితె చాలునె...

**అన్నమయ్య** : యొక్కలాన నీవు నేను మొరతోపులాడంగాను

**క్షేత్రయ్య** : మేరగాదు రమ్మనవే నా సామిని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

మొరతోపు శాయక మువ్వ గోపాల సామిని

**అన్నమయ్య** : కొండలో కోవిల కుయ్యి గుండె పగిలే, నీ
యండకు రాగా ప్రాణమంతలో బ్రతికెరా...

**క్షేత్రయ్య** : కోడి కూసే నయ్యయ్యో నాగుండె .... అని ఉంది.

ఈ గేయంలో కోయిల ప్రస్తావన ఉంది. కోయిలకు, తెలుగు వారికి అవినాభావ సంబంధం ఉంది. నిత్య జీవితంలో కమ్మని కంఠం కలిగిన వారిని కోయిలతో పోలుస్తారు. అదేవిధంగా కోడి కూతల మీద తెలుగు పల్లె ప్రజల జీవన చర్యలు ఆధార పడి ఉన్నాయి.

బంకించంద్ర ఛటర్జీ రాసిన 'వందేమాతరం' ప్రేరణతో ఒక అజ్ఞాత కవి 15 డిసెంబరు 1905 నాటి కృష్ణా పత్రికలో 'ది క్రైమ్ ఆఫ్ మదర్ ఇండియా' శీర్షికతో ఒక గేయం రాశాడు.

'హిందువులారా! ఎన్నాళ్ళీగతి
మందమతులరై మాటికి జెదెదరా
నందనులగు మీరందరు స్రుక్కగ
యెందుకు నా బ్రతుకితరుల కోసమ
.....................................
...................................
దూడ నోరుగొట్టి ద్రోహంబు గొల్లలు
పాడి సమస్తము పరుల కమ్మగతి
కూడు లేని నా కొడుకుల గాదని
యేడకో నాధన మెల్లను బోయెడి
చీము నెత్తురు చిక్కెనో లేదో' – అంటూ రాశాడు.

ఇందులో ప్రజలను చైతన్య పరిచాడు. చిలకమర్తి లక్ష్మీనరసింహం రాసిన 'భరత ఖండంబు చక్కని పాడియావు'– అనే పద్యభావం కూడా అందులో ఉంది. ఆ రోజుల్లో కవులు బ్రిటీషు పాలకులకు భయపడి, తమ భావాలను అజ్ఞాతంగా ఉంటూ తెలియజేశారు. ఆరోజు వారికి కీర్తి కండూతి లేదు. ప్రజాక్షేమమే వారికి ముఖ్యం. ఇలాంటి అజ్ఞాత కవులెందరో తిరుగుబాటును వివిధ ప్రక్రియల్లో వ్యక్త పరిచారు. అలాంటి వాటిల్లో అగ్రగణ్యమైనది గేయం.

విశ్వకవి రవీంద్రుని 'జనగణమన' గీతాన్ని అనుకరిస్తూ తెలుగు జాతీయోద్యమ కవి దామరాజు పుండరీకాక్షుడు 'ఆంధ్ర మాతస్తవము' చేశాడు.

వరధర భర సుఖదాయినీ జయహే
ఆర్య వరాంధ్ర సుజాతా!
1. గంజాం విశాఖ గోదావరి కృష్ణా
తుంగ త్రిలింగ సమేతా
వేద మహాచల విమలానంద
మంజుల మహిత మహేంద్ర

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

2. మృదు మధు భాషా భూషా
సదమల శీల సుహాసా
వందే వరధర మాతా
జయ జయ జయ
సుందర శ్యామల జయహే
ఆర్య వరాంధ్ర సుజాతా
జయహే జయహే!
జయహే జయహే!!

ఈ గీతంలో ఆంధ్రమాతను మృదు మధు భాషా భూషితగా, సుందర శ్యామల విరాజితగా దామరాజు వర్ణించారు. గంజాం, విశాఖ, గోదావరి, కృష్ణా, తుంగ, త్రిలింగ మొదలగు వాటిని ప్రస్తావిస్తూ ఘనంగా శ్లాఘించాడు. ఇందులో పెద్ద నగరాలను, జీవనదులనూ ప్రస్తావించాడు. ఆనాడు గంజాం ఆంధ్రలోనే ఉన్నట్లు తెలుస్తున్నది. అదే విధంగా ఈ కవే శంకరంబాడి సుందరాచారి రాసిన 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' గేయాన్ని అనుకరిస్తూ 'మా తెలుగు వాణికి మల్లె పూదండ' గేయాన్ని రాశాడు.

'మా తెలుగు వాణికి మల్లె పూదండ
మా తెలుగు పలుకులలో మంచి ముత్యాలు
స్వరములో నృత్యాలు
పద వీథిలో లయలు
చమకంబులో హొయలు
ఫలియించు భావాలు

కిలకిలా కావ్యాలు కళలు గాలించేయ
కమ్మగా కవులెల్ల కయితలను చుంటేను
శృంగార హంసలే చిందుతాయీ
బంగారు చిలుకలే పలుకుతాయీ
..................................
...................................
తిక్కన్న కవి కీర్తి
నన్నయ్య యశవల్లి
శ్రీనాథు ప్రఖ్యాతి
సుకవి పోతన కాంతి
అందరికి హర్షమై
ఆటలాడే భాష
నీ వీణలో పల్కగా
నీ పల్కులో చిల్కగా

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :10.16(2026); IC Value:5.16; ISI Value:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

శ్రీ తెలుగు వాణి...శ్రీ తెలుగు వాణి' – అని నివాళులర్పించాడు.

ఈ గేయంలో కవి తెలుగు మాటలను మంచి ముత్యాలతో పోల్చాడు. తిక్కన, నన్నయ, శ్రీనాథుడు, పోతనల కవిత్వాన్ని ప్రశంసించాడు. తెలుగు భాష అందరికీ హర్షాన్ని కలిగిస్తుందని, పిల్లలతో ఆట్లాడే భాషయని అంటాడు.

అదే విధంగా డా॥ యనమదల పుల్లయ్యరావు రాయప్రోలు సుబ్బారావు రాసిన 'ఏదేశమేగినా' గేయాన్ని అనుసరిస్తూ ఇలా గేయం రాశాడు.

'అనుమానమేలనే జై ఆంధ్ర సోదరీ!
అనుమానమేలరా జై ఆంధ్ర సోదరా!

ఆంధ్రులం మేమంచు అందరిలో పాడగా
ఆంధ్ర తేజం నేడు అందరిలో పాడగా
.........................................
........................................
నా జీవనాడు బోలు నందనవనమ్మెక్కడుంది
నానదులు పొంగారు నవస్వాదు నీరమ్ము
నా అవని పండేను నవామృతపు పంట' – అంటూ ఆంధ్రమాతను ప్రశంసించాడు.

పై గేయంలో ఆంధ్రతేజాన్ని ఘనంగా పేర్కొన్నాడు. అదే విధంగా తెలుగుదేశంలోని నదులను ప్రశంసించాడు. ఇలా ఎందరో తెలుగు కవులు ఆధ్యాత్మికతను నదులను, నగరాలను, కవులను ప్రస్తావిస్తూ తెలుగుదేశాన్ని తేటపరిచారు.

### ఆధార గ్రంథాలు

1. తెలుగు జానపద గేయ కవిత్వం – బి.రామరాజు
2. గురజాడ గేయ కవిత్వం